www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

శనివారం
31.10.2026





> భాగ్యనగరానికి తాగునీటిని, అందాన్ని అందించిన చారిత్రక ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు త్వరలోనే సరికొత్త రూపు సంతరించుకోనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలతో ఈ జంట జలాశయాలను నింపేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. దీనికి సంబంధించి కీలకమైన మౌలిక వసతుల పనులకు శ్రీకారం చుడుతూ ప్రభుత్వం భారీ ముందడుగు వేసింది.
>
> కలంజ్యోతి, హైదరాబాద్

మూసీ ప్రక్షాళనలో ముందడుగు

- జంట జలాశయాలకు గోదావరి జలాలు
- మూసీ పునరుజ్జీవనంతో సరికొత్త శోభ
- భారీ నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి కార్యచరణ 3 లో
- నీటి తరలింపునకు గ్రావిటీ పైప్‌లైన్ల నిర్మాణం
- ప్రాజెక్టు నిర్వహణకు పదేళ్ల అనుమతి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ లావాదేవీలపై సంచలన వివరాలు వెల్లడించారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉంటుందని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ భూముల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

కలంజ్యోతి, న్యూఢిల్లీ

- అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో కాపాడాం
- మియాపూర్‌లో రూ.50 వేల కోట్ల భూమి దక్కింది
- గత పాలకుల హయాంలోనే భారీ ఆక్రమణలు
- విక్రయ నిధులతో అభివృద్ధి పనులు చేపడతాం
- అసెంబ్లీ వేదికగా బహిరంగ చర్చకు సిద్ధమా?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2 లో

రూ.1.50 లక్షల కోట్ల భూముల పరిరక్షణ



నవంబర్ 3న ఓటర్ల తుది జాబితా

- మళ్లీ మారిన ప్రత్యేక సవరణ షెడ్యూల్
- అభ్యంతరాల పరిష్కారానికి గడువు పొడిగింపు
- తెలంగాణలో 2.59 కోట్ల పేర్లకు ఆమోదం
- ఏపీలో 42.55 లక్షల ఓటర్ల ఖరారు 4 లో

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
2
శనివారం 31.10.2026
www.kalamjyothi.com

రూ.1.50 లక్షల కోట్ల భూముల పరిరక్షణ



కలంజ్యోతి, న్యూఢిల్లీ (అక్టోబర్ 30) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఆయన ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ లావాదేవీలపై సంచలన విషయాలు వెల్లడించారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉంటుందని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ భూముల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

లగ్జరీ కార్లు, ముడుపులతో లావాదేవీలు నడిపారు..

మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన బంధువు దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ భూ లావాదేవీల్లో లగ్జరీ కార్లను లంచంగా ఇచ్చారని, నగదు రూపంలో భారీగా ముడుపులు అందాయని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఈ భూ బాగోతంపై నిరంతరం న్యాయపోరాటం చేస్తున్నట్లు గుర్తుచేశారు.

గత పాలకుల హయాంలోనే భారీ ఆక్రమణలు..

ఐఎంజీ భూములు, కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి, గుర్రంగూడ అటవీ భూములు, మంచిరేవులలోని 143 ఎకరాలు సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కాపాడినట్లు సీఎం వివరించారు. ఈ వ్యవహారాల్లో కేటీఆర్, బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉందని ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమి, భద్రాద్రి కొత్తగూడెం భూముల అంశాలనూ ప్రస్తావించారు. పద్మాలయ స్టూడియోస్, లాంకో భూముల వివాదాలను అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పరిష్కరించలేదని కేసీఆర్, హరీశ్‌రావులను ప్రశ్నించారు. హరీశ్‌రావు మామ హన్మంతరావుపై కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

విక్రయ నిధులతో అభివృద్ధి పనులు చేపడతాం..

స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూములను విక్రయించి వచ్చిన నిధులను విద్య, సాగునీరు, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయ ప్రతిపాదనలను పరిశీలించి, ఆ నిధులతో చేపట్టాల్సిన ప్రాజెక్టులను గుర్తిస్తుందని తెలిపారు. మియాపూర్ తీర్పుపై కేసీఆర్, కేటీఆర్ స్పందించాలని, దమ్ముంటే అసెంబ్లీ వేదికగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.





మాజీ సర్పంచ్ చింతకింది అశోక్ మృతి

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 30) : చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ తండ్రి చింతకింది అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఉప్పరపల్లి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, నెక్కొండ మండల నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రఫీ, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, మాజీ సర్పంచులు పెరుమాళ్ల శ్రీధర్ రెడ్డి, కుండే మల్లయ్య, ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రాణా ప్రతాప్ సంతాపం

చింతకింది అశోక్ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని అశోక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ తర్వాత నిర్వహించిన అంతిమ యాత్రలో ఆయన పాల్గొన్నారు.





అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు



కలంజ్యోతి, సంగారెడ్డి (అక్టోబర్ 30) : తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు బోధించేందుకు వివిధ విభాగాలలో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు. కళాశాలలో బీబీఏ విభాగంలో ఒకటి, ఇంగ్లీష్ విభాగంలో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ కనీసం 55 శాతం మార్కులతో, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులు నవంబర్ 2న కళాశాలలో జరిగే డెమో, ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో నేరుగా హాజరుకావాలని సూచించారు.



విద్యార్థినుల్లో అప్రమత్తత అవసరం

సీనియర్ సివిల్ జడ్జి రాధిక

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 30) : సమాజంలో జరుగుతున్న పలు ఘటనల నేపథ్యంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి జి. రాధిక ఉద్బోధించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీస్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమస్య ఎదురవక ముందే జాగ్రత్త పడాలని ఆమె సూచించారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడ కూడదని, వారు ఏదైనా బహుమతులు ఇస్తే తీసుకోకూడదని తెలిపారు. తాత్కాలిక ఆనందాల కొరకు కాకుండా, విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకై కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు, పోషకులు చెప్పే విషయాలను విద్యార్థులు అనుసరించాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలన్నారు. ప్రతి విషయం పట్ల పాజిటివ్ దృక్పథాన్ని ఏర్పరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడారపు పరమేశ్వర్, లీగల్ సెల్ చీఫ్ న్యాయవాది కే రాజలింగం, లీగల్ వాలంటరీ లోలం గంగన్న, కె ఎస్ గంగాధర్ ,చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీలత, ఇన్చార్జ్ హెచ్ఎమ్ ఎండి గౌసోద్దీన్ తో పాటు పట్టణ ఎస్సై ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీజేపీ మహా పాదయాత్రకు

ముమ్మరంగా ఏర్పాట్లు

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్30) : ఎస్ఐఆర్ పై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్మల్ లో నిర్వహించనున్న మహా పాదయాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాట్ల కోసం బీజేపీ శాసనసభా పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించి నాయకులతో చర్చించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు, అయ్యన్నగారిభూమయ్య, రమణారెడ్డి, సరికెల గంగన్న, శ్రీనివాస్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజి నరేష్, జింక సురేందర్, ఈశ్వర్, కూన శశాంక్, సూరజ్ నాయక్, నాయకులు కందుల హరీష్, భరత్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
3
శనివారం 31.10.2026
www.kalamjyothi.com

మూసీ ప్రక్షాళనలో ముందడుగు







కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 30) : భాగ్యనగరానికి తాగునీటిని, అందాన్ని అందించిన చారిత్రక ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు త్వరలోనే సరికొత్త రూపు సంతరించుకోనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలతో ఈ జంట జలాశయాలను నింపేందుకు పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధమైంది. దీనికి సంబంధించి కీలకమైన మౌలిక వసతుల పనులకు శ్రీకారం చుడుతూ ప్రభుత్వం భారీ ముందడుగు వేసింది.

భారీ నీటి శుద్ధి కేంద్రాలు..

గోదావరి నీటిని శుద్ధి చేసి జలాశయాలకు మళ్లించేందుకు అధునాతన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మించనున్నారు. ఘన్‌పూర్‌లో 120 ఎంఎల్డీ, హిమాయత్‌సాగర్ వద్ద 70 ఎంఎల్డీ సామర్థ్యంతో భారీ నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా గోదావరి జలాలను పూర్తిస్థాయిలో శుద్ధి చేసి తరలించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించారు.

గ్రావిటీ పైప్‌లైన్ల నిర్మాణం..

నీటి తరలింపు ప్రక్రియ కోసం కోకాపేట్ నుంచి ఉస్మాన్‌సాగర్ వరకు, ఉస్మాన్‌సాగర్ నుంచి హిమాయత్‌సాగర్‌ను అనుసంధానిస్తూ భారీ గ్రావిటీ పైప్‌లైన్లను నిర్మించనున్నారు. అలాగే హిమాయత్‌సాగర్ నుంచి బుద్వేల్ రిజర్వాయర్‌కు నీటిని సజావుగా తరలించేందుకు ప్రత్యేక పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో పనులు..

ఈ భారీ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పనులను అమలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పనుల నియామక తేదీగా 2026 జూన్ 24ను నిర్ణయించిన ప్రభుత్వం, ప్రాజెక్టు నిర్వహణ, మౌలిక వసతులకు పదేళ్ల పాటు అధికారిక అనుమతులు మంజూరు చేసింది. ఈ పనులు పూర్తయితే జంట జలాశయాలు నిరంతరం జలకళతో విలసిల్లడమే కాకుండా, మూసీ నదికి పూర్వవైభవం రానుంది.



అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి



కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 30) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, యువకులు రక్తదానం చేశారు. దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్మరణలో రక్తదానం వంటి మానవతా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిస్తూ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, బీజేపీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండ

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 30) : నర్సంపేట రూరల్ మండలం గురిజాల గ్రామానికి చెందిన గణిపాక చందు అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెళ్లి నరసింహం, మాజీ ఎంపీటీసీలు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోటూరి రవి, మండల నాయకులు బండారు చిన్నవెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు గజ్జి రాము, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, సంగెం శ్రీకాంత్, మంచిక దేవేందర్, దూడెల ప్రకాష్, పోషాల భిక్షపతి, దూడల ప్రవీణ్, మర్ద రమేష్, ఆరేపల్లి రాజు, పుంజాల సుమన్ పాల్గొన్నారు.



కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
4
శనివారం 31.10.2026
www.kalamjyothi.com

నవంబర్ 3కెన ఓటర్ల తుది జాబితా

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 30) : తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి సవరించింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజా మార్పుల ప్రకారం రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది. పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఏపీలో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉండగా, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి కాకపోవడంతో గడువు పొడిగించారు.



అభ్యంతరాల పరిష్కారానికి గడువు పొడిగింపు..



ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును ఈసీ పొడిగించింది. తెలంగాణలో ఈ గడువును నవంబర్ 26 వరకు, ఆంధ్ర ప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు అధికారికంగా సమాచారం పంపింది.

రాజకీయ పార్టీలకు సమాచారం ఇవ్వాలని ఈసీ ఆదేశం..

సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తక్షణమే తెలియజేయాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించింది. మార్పు చేసిన షెడ్యూల్ వివరాలను అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా అందించాలని అధికారులను ఆదేశించింది.

తెలంగాణలో 2.59 కోట్ల పేర్లకు ఆమోదం..

తెలంగాణలో ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు 3.38 కోట్లకు పైగా ఓటర్లు ఉండగా, అందులో 73.39 లక్షల మందిని వలస, మరణం, నకిలీ ఓట్ల కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ నుంచి తొలగించారు. జారీ చేసిన నోటీసులలో 92 లక్షలకు పైగా పరిశీలన పూర్తి కాగా, ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చేందుకు అధికారులు ఆమోదం తెలిపారు. 59.31 లక్షల మంది సాంకేతిక సమస్యలను పరిష్కరించగా, 50,690 మంది అనర్హులుగా తేలారు.

ఏపీలో 42.55 లక్షల ఓటర్ల ఖరారు..

ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై అధికారులు సమగ్ర విచారణ పూర్తి చేశారు. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చేందుకు తుది ఆమోదం లభించింది. విచారణ, క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

కొడిపల్లిలో దొంగకు దేహశుద్ధి

కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 31) : నర్సాపూర్ నియోజకవర్గంలోని కొడిపల్లి మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి చోరీకి యత్నించిన ఓ దొంగను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కొడిపల్లి మండల కేంద్రంలోని మల్లికార్జున కాలనీకి చెందిన బుజ్జిగాడి భూమయ్య కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఓ దొంగ ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి, బీరువాను పగలగొట్టి నగదు, ఆభరణాలు దొంగిలించేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో భూమయ్య కుమారుడు గోపాల్ ఇంటికి



చేరుకోగా, ఇంట్లో నుంచి అనుమానాస్పద శబ్దాలు వినిపించాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొడుతున్న దొంగ కనిపించడంతో వెంటనే అప్రమత్తమైన గోపాల్ కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల స్థానికులు అక్కడికి చేరుకుని దొంగను పట్టుకుని దేహశుద్ధి చేసి, అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ ప్రతిమసింగ్

కలంజ్యోతి, నర్సాపూర్ (అక్టోబర్ 30) : నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని డీసీహెచ్ శివదయాల్‌తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి నాణ్యమైన సేవలు అందించాలని, రోగుల సంఖ్యకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ వంశీ, వైద్యులు మీర్జా, గైనకాలజిస్ట్ ప్రేమవర్ధిని, అనస్థటిస్ట్ దుర్గా, సివిల్ సర్జన్ రాము, వసుంధర, వీణ, ప్రియదర్శిని, నర్సింగ్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







వధూవరులకు ఆశీర్వాదం

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 30) : చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాయితోజు హైమ, శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రీకాంత్, శ్రీజల వివాహ వేడుకకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో పర్ధిల్లాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, నెక్కొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సంగని సూరయ్య, పార్టీ సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ మెడబోయిన కుమార్, ఎంపీటీసీ పరకాల రాజన్న, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జిలు బోడ మురళి నాయక్, మాతంగి రాజు, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు విష్ణు, గ్రామ ప్రధాన కార్యదర్శి జంగిలి శ్రీకాంత్, వార్డు సభ్యుడు కరకల అఖిల్, గ్రామ పార్టీ నాయకులు జరుపుల నర్సు, గుగులోతు సురేందర్ పాల్గొన్నారు.



భాగ్యనగరానికి తాగునీటి గండం

- **జనవరి నుంచి 8 నెలల పాటు నీటి కష్టాలు**
- **రోజుకు 100 ఎంజీడీల కొరత ఏర్పడే ప్రమాదం**
- **ఏడు నియోజకవర్గాలపై తీవ్ర ప్రభావం**
- **జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి**

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 30) : హైదరాబాద్ నగరానికి వచ్చే ఏడాది జనవరి నుంచి ఎనిమిది నెలల పాటు తీవ్ర నీటి కష్టాలు తప్పవని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. మంజీరా, సింగూరు జలాశయాలలో నీటి మట్టాలు అడుగంటిపోవడంతో నగరానికి తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశముందని తెలిపారు. ఈ తీవ్ర ప్రభావం జనవరి నుంచి ప్రారంభమై సెప్టెంబర్ వరకు కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

రోజుకు 100 ఎంజీడీల కొరత ఏర్పడే ప్రమాదం..

మంజీరా, సింగూరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు పడిపోవడంతో పాటు భూగర్భ జలాలు తగ్గడం వల్ల రోజుకు సుమారు 100 మిలియన్ గ్యాలన్ల (ఎంజీడీ) నీటి కొరత ఏర్పడనుందని వివరించారు. వర్షాభావం కారణంగా ప్రాజెక్టుల్లోకి ఆశించిన స్థాయిలో నీరు చేరకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని, దీనివల్ల నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై తీవ్ర ఒత్తిడి పడనుందని పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సమీకరణ..

ఎదురవుతున్న భారీ నీటి కొరతను అధిగమించేందుకు అధికారులు విస్తృత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. గోదావరి నుంచి 100 ఎంజీడీ, కృష్ణా నది నుంచి 1015 ఎంజీడీ, ఉస్మాన్‌సాగర్ నుంచి మరో 5 ఎంజీడీల నీటిని నగరానికి తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ చర్యలతో 60 శాతం కొరతను భర్తీ చేయగలిగినప్పటికీ, ఇంకా 20 నుంచి 40 శాతం వరకు ఎద్దడి తప్పదని ఆయన స్పష్టం చేశారు.

ఏడు నియోజకవర్గాలపై తీవ్ర ప్రభావం...

ఈ సంక్షోభ ప్రభావం నగరంలోని ఏడు నియోజకవర్గాలపై అధికంగా పడనుందని, ముఖ్యంగా శేరిలింగంపల్లిలో 80 శాతం వరకు సమస్య ఉండొచ్చని అంచనా వేశారు. పటాన్‌చెరు నుంచి నార్సింగి వరకు దాదాపు 3 లక్షల తాగునీటి కనెక్షన్లకు సరఫరాలో అంతరాయం కలగనుంది. తాగునీటి ఎద్దడి దృష్ట్యా నగర ప్రజలంతా నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకున్నారు

దర్శకుడు నితేష్ తివారీ ప్రతిష్టాత్మక పౌరాణిక చిత్రం 'రామాయణ'లో శూర్పణఖ పాత్ర పోషిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్, లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ప్రీమియర్ వేదికపై తన పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శూర్పణఖ పాత్రను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారని, యుద్ధానికి ప్రధాన కారణమైన ఆ పాత్రలో ఎంతో లోతు, వైవిధ్యం ఉందని తెలిపింది. భారతీయ చరిత్రను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే ఇలాంటి బహుముఖ కోణాలున్న పాత్రను చేయడం తనకు ఎంతో ఆసక్తిని కలిగించిందని పేర్కొంది. రణబీర్ కపూర్, సాయి పల్లవి, యశ్, సన్నీ డియోల్ ప్రధాన పాత్రల్లో ఎ.ఆర్. రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం నవంబర్ 5, 2026న విడుదల కానుంది.

Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.